# 'వెలుగు' లేని పల్లెలు

- గ్రామాలకు దూరమైన ఆర్టీసీ బస్సులు
- ఆటోలు, ఇతర వాహనాలను ఆశ్రయిస్తున్న ప్రజలు
- అవస్థలుపడుతున్న విద్యార్థులు, ప్రజలు

మరిపెడ, ఫిబ్రవరి 23 : గ్రామీణ ప్రాంత ప్రజల రవాణా సౌకర్యానికి పెద్ద దిక్కుగా ఉన్న ఆర్టీసీ సేవలు పల్లెలకు దూరమయ్యాయి. దీంతో సామాన్య ప్రజలతోపాటు కళాశాల, పాఠశాలల విద్యార్థులు ఇబ్బందిపడుతున్నారు. ప్రమాదమని తెలిసినా చేసేది లేక ఆటోలను ఆశ్రయిస్తున్నారు. పరిమితికి మించి వాహనాల్లో ప్రయాణిస్తూ ప్రమాదాలకు గురవుతున్నారు. మరిపెడ మండలంలో 48 గ్రామ పంచాయతీల్లో దాదాపు సుమారు 60వేల మంది జనాభా ఉన్నారు. నిత్యం వివిధ పనుల నిమిత్తం గ్రామాల నుంచి వేలాది మంది మండల కేంద్రానికి రాకపోకలు సాగిస్తున్నారు. కొంతమందికి కార్లు, బైక్‌లు ఉండగా, మిగతా వారంతా ఆర్టీసీ బస్సులతోపాటు ఇతర వాహనాలపై ఆధారపడుతున్నారు. కాగా, నష్టాల పేరుతో ఆర్టీసీ అధికారులు కొన్ని రూట్లలో బస్సులను పూర్తిగా నిలిపివేయడంతో ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని అన్ని గ్రామాలకు బస్సు సర్వీసులు లేకపోవడంతో పాఠశాల, కళాశాలల విద్యార్థులతోపాటు వివిధ పనులకు వెళ్లే ప్రజలు, కూరగాయలు, పండ్లను మార్కెట్‌కు తీసుకెళ్లి అమ్మే రైతులు ఇబ్బందిపడుతున్నారు. గ్రామాలకు బస్సులు రాకపోవడంతో ప్రత్యామ్నాయంగా ఆటోలు, ట్రాక్టర్లు ఇతర వాహనాలను ఆశ్రయిస్తున్నారు. ఆటోలో ప్రయాణం ప్రమాదమని తెలిసినా వేరేదారి లేదని వాపోతున్నారు.



### పల్లె బస్సులు చూడలేదు..

నీలికుర్తి గ్రామంతోపాటు శివారు తండా ప్రజలు ఇంత వరకు పల్లె బస్సులను చూడలేదు. పల్లెలకు బస్సులు రాని కారణంగా విద్యార్థులు, రైతులు, సాధారణ ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. ఆర్టీసీ బస్సులు చాలా గ్రామాల్లో తిరగడం లేదు. అధికారులు ఆలోచించి గ్రామాలకు బస్సులను నడపాలి.

– గాదెగాని నాగన్న, నీలికుర్తి గ్రామం



### ప్రజల ప్రాణాలు కాపాడాలి

ఆర్టీసీ బస్సులు గ్రామాలకు రావడం లేదు. దీంతో ప్రజలు ఎక్కువగా ఆటోల్లో ప్రయాణిస్తున్నారు. ప్రమాదమని తెలిసినా వేరే దారిలేక ఆటోల్లోనే వెళ్లాల్సి వస్తున్నది. గ్రామాలకు ఆర్టీసీ బస్సులను నడిపి ప్రజల ప్రాణాలు కాపాడాలి.

– మాలోత్ భిక్షపతి, భూక్యాతండా



## ఎమ్మెల్సీ కవిత పర్యటన ఏర్పాట్ల పరిశీలన

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 23 : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేడు మానుకోట జిల్లాలో పర్యటించనున్నారు. ఈ మేరకు ఆదివారం పట్టణంలో మాజీ ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మార్నేని వెంకన్న, పర్కాల శ్రీనివాస్ రెడ్డి, యాళ్ల మురళీధర్ రెడ్డి, మహబూబ్ పాషా, తదితరులు పాల్గొన్నారు.



పార్టీ కార్యాలయంలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న మాజీ ఎంపీ కవిత

## వధూవరులకు మాజీ మంత్రి ఆశీర్వాదం

పెద్దవంగర, ఫిబ్రవరి 23 : మండలంలోని ఉప్పరగూడెం గ్రామ మాజీ సర్పంచ్ దుంపల జమున–సమ్మయ్య దంపతుల కొడుకు సురేశ్‌కుమార్–రోహిత వివాహ వేడుకల్లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొన్నారు. వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఐలయ్య, సంజయ్, నాయకులు సుధీర్‌కుమార్, షర్ఫొద్దీన్, శ్రీనివాస్, రఘు, పటేల్‌నాయక్, సోమనర్సయ్య, రాము, వేణుసాగర్ పాల్గొన్నారు.



వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ మంత్రి దయాకర్‌రావు

## మాజీ కౌన్సిలర్‌కు పరామర్శ

మహబూబాబాద్ రూరల్ : మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని మాజీ కౌన్సిలర్ చౌడవరపు రంగన్న కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు ఆదివారం పట్టణంలోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట బానోత్ రవికుమార్, వెంకన్న ఉన్నారు.



రంగన్నను పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ రవీందర్‌రావు

## ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చాలి

గార్ల, ఫిబ్రవరి 23: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు జీ నాగయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని మంగపతిరావు భవనంలో గడ్డిపాటి రాజారావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో మూడుసార్లు అధికారంలోకి వచ్చిన బీజేపీ, రాష్ట్రంలో మొదటిసారి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నాయన్నారు. బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాటలకు సిద్ధంగా కావాలన్నారు. ఈ కార్యంలో జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి సత్యవతి, వెంకటేశ్వర్లు, వీరస్వామి, గోవింద్, పాల్గొన్నారు.

# ఉద్యమకారుల హామీలను అమలు చేయాలి



నర్సింహులపేట: పోస్టుకార్డులతో తెలంగాణ ఉద్యమ కారులు

నర్సింహులపేట, ఫిబ్రవరి 23 : ఎన్నికల సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం పలువురు ఉద్యమకారులు పోస్టు కార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం రేవత్‌రెడ్డి ఎన్నికల ముందు ఉద్యమకారులకు నెల కు రూ.25 వేల పింఛన్, బస్సు, రైలు ఫ్రీ పాస్‌లు, 250 గజాలతో ఇంటి స్థలం ఇస్తామని చెప్పి 14 నెలలు గడుస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు.కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకుడు వాసిరెడ్డి నర్సింహారెడ్డి, చల్ల వెంకన్న, వెంకటేశ్వర్లు, వెంకన్న, పరమేశ్, ఖలీల్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

### 250గజాల స్థలం ఇవ్వాలి

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 23 : కాంగ్రెస్ ప్రభుత్వం తన మ్యానిఫెస్టోలో ప్రకటించినట్లుగా ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం జిల్లా నాయకుడు అహ్మద్‌ఖాన్ అన్నారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉద్యమకారులు తమ హామీలను సాధించుకోవడానికి మరో ఉద్యమానికి సిద్ధం కావాలన్నారు. ఐదారు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నందున ఈ లోపుగా ఎంపీ, ఎమ్మెల్యేలపై ఒత్తిడి తేవాలన్నారు. కార్యక్రమంలో ఉద్యమ కారులు శివరాజ్, రామకృష్ణ, అశోక్, ఇంతియాజ్, హనుమంతు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహితంగా కల్యాణ వేడుకలు

డోర్నకల్, ఫిబ్రవరి 23 : ఈ రోజులో పెండ్లిళ్లు, ఇతర శుభకార్యాలు చేయాలంటే ప్లాస్టిక్ వినియోగం తప్పనిసరి. అలాంటిది డోర్నకల్ మండలం వెన్నారం గ్రామ పంచాయతీ కార్యదర్శి సంప త్ ప్లాస్టిక్ వస్తువులను ఉపయోగించకుండా కల్యా ణం చేసుకున్నాడు. వెన్నారం పంచాయతీ కార్యదర్శి సంపత్– నవ్య కల్యాణం ఖమ్మం రూర ల్ మారెమ్మ తల్లి గుడి వద్ద అమ్మ కల్యాణ మండపం లో జరిగింది. భోజనాలకు అరటి ఆకులు, మంచి నీళ్లు తాగేందుకు మట్టి గ్లాసులు, క్లాత్ ఫ్లెక్సీలు, బంధువులు కూర్చునేందుకు వీఐపీ కుర్చీలను ఉపయోగించాడు. ఎక్కడా ప్లాస్టిక్ వస్తువులను వాడలేదు. కల్యాణానికి వచ్చిన ముఖ్యమైన అతిథులకు వనజీవీ రామయ్య చేతుల మీదగా మొక్కలను పంపిణీ చేశాడు.



పెండ్లి భోజనాల్లో వినియోగించిన అరటి ఆకులు, మట్టి గ్లాసులు



వధూవరులు వెన్నారం పంచాయతీ కార్యదర్శి సంపత్– నవ్య

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★Hema Motors needs Sales Executive: any Degree 2 wheeler must, Accountant: good Knowledge in Tally must and Min 1 to 2 Yrs of Exp in Automobile Dealership Walk in Interview with resume on 24th & 25th Feb 2025 between 11 am to 6.pm Cont: Hema Motors Pvt Ltd, Opp: Govt ITI, Mulugu Road, Wgl, Cell: 8008204442, 9154921942.
NTW-15465

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మరిపెడ, ఫిబ్రవరి 23 : మరిపెడ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 1999–2000 బ్యాచ్ పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఆరు నుంచి పదో తరగతి వరకు చదువుకున్న విద్యార్థులు 25 సంవత్సరాల తర్వాత ఒక్కచోట కలుకొని, తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తమకు పాఠలు చెప్పిన గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు గోపాల్ రెడ్డి, వీరస్వామి, సోమయ్య, తిరుమల భిక్షం, పూర్వ విద్యార్థులు భాస్కర్, వీరన్న, ఉపేందర్, రవి, డా.గోపి, అప్పన్న, దేవేందర్, పరశురాములు, నిర్మల, రాజేశ్వరి, సువర్ణ, భవాని పాల్గొన్నారు.



కేసముద్రం: పూర్వ విద్యార్థులు

### కేసముద్రంలో..

కేసముద్రం, ఫిబ్రవరి 23: మండల కేంద్రంలోని ఎస్‌వీవీ హైస్కూల్‌లో 2015–16 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్ననాటి గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చాంద్, మల్లయ్య, వెంకటేశ్వర్లు, చారి, మధు, నరేశ్, నూర్జహాన్, సుధాకర్, మల్లేశం, నాగరాజ్, విద్యార్థులు కొండ్రెడ్డి గగన్‌రెడ్డి, మోహన్, సందీప్, రోహిత్, శిరీష, అంజలి, అనూష, జ్యోతి పాల్గొన్నారు.



మరిపెడ: గురువులతో పూర్వ విద్యార్థులు

## 58 యూనిట్ల బ్లడ్ సేకరణ

తొర్రూరు, ఫిబ్రవరి 23 : తొర్రూరు పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ జన్మదినాన్ని పురస్కరించుకొని తొర్రూరు పట్టణంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. యువత సహా పలువురు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదానం చేసిన దాతలను నిర్వాహకులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సంస్థ కాకిరాల హరిప్రసాద్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. మెగా రక్తదాన శిబిరంలో 58 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు రెడ్ క్రాస్ ప్రతినిధులు వెల్లడించారు.



ఇనుగుర్తి మండలం చిన్ననాగారంలో ముత్యాలమ్మ తల్లికి పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్

## విద్యార్థులతో భోజనం చేసిన కలెక్టర్

బయ్యారం, ఫిబ్రవరి 23 : మండలంలోని నామాలపాడు ఏకలవ్య పాఠశాలను శనివారం రాత్రి కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కిచెన్‌రూం, డైనింగ్, స్టాక్ రూమ్‌లను సందర్శించి, రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు సక్రమంగా బోధించి, ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అలాగే విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. పాఠశాల ఆవరణను శుభ్రంగా ఉంచాలన్నారు. అనంతరం డైనింగ్ హాల్‌లో విద్యార్థులతో కలిసి కూర్చొని భోజనం చేస్తూ వారిని ఆప్యాయంగా పలుకరించారు. సమస్యలు, సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్

# ఆడుకునేదేలా ?

- అంగన్‌వాడీ సెంటర్‌లో పాడైపోయిన ఆట వస్తువులు
- ఇబ్బందిపడుతున్న చిన్న పిల్లలు

నర్సింహులపేట, ఫిబ్రవరి 23 : మండల కేంద్రంలోని అంగన్‌వాడీ సెంటర్‌లో పిల్లలు ఆడుకునే ఆట వస్తువులు విరిగిపోయి చెత్తాచెదారంతో నిండిపోయాయి. ఉయ్యాల, రింగ్ ఆట వస్తువులు విరగడంతో పిల్లలు ఆడుకునే అవకాశం లేకుండా పోయింది. చిన్న పిల్లలకు ఆటలాడిస్తూ చదువు నేర్పితే సులువుగా నేర్చుకుంటారు. సంబంధిత ఐసీడీఎస్ అధికారులు విరిగిపోయిన ఆట వస్తువులకు మరమ్మతు చేసి వినియోగంలోకి తీసుకురావాలని అంగన్‌వాడీ పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.



నర్సింహులపేట అంగన్‌వాడీ సెంటర్‌లో విరిగిపోయిన ఆట వస్తువులు

## ఇంట్లో చోరీ: నగదు, బంగారం అపహరణ

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 23 : పట్టణంలోని ఓ ఇంట్లో ఆదివారం చోరీ జరిగింది. బాధితురాలు సునీత కథనం ప్రకారం.. సునీత పట్టణంలోని పాణిని హైస్కూల్ వెనుకాల నివాసముంటున్నది. శనివారం రాత్రి డోర్లు తీసి నిద్రించగా, అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తి ఇంట్లోకి చొరబడి మెడలో ఉన్న మూడున్నర తులాల బంగారు గొలుసు, బీరువాలో ఉన్న రూ.10 వేల నగదును అపహరించాడు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సునీత తెలిపారు.

## అంజయ్యను అభినందించిన డీజీపీ

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 23 : ఆల్ ఇండియాలో సిల్వర్ మెడల్ పొందిన అంజయ్యను తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ ఆదివారం అభినందించారు. ఈ నెల 15న జార్ఖండ్ రాష్ట్రం రాంచీలో జరిగిన 68వ ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్‌లో సబటేజ్ చెక్ రూమ్ సెర్చ్ విభాగంలో వీవీఐపీ, వీఐపీలు నివాసముండే రూమ్‌ను ఎలాంటి హానికర వస్తువులు లేకుండా చూసుకున్న విధానంలో తెలంగాణ తరపున అంజయ్య పాల్గొని సిల్వర్ మెడల్‌ను సాధించగా, డీజీపీ ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందించారు.

## పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 23 : ఈ నెల 27న జరుగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో దివ్యాంగ పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలను కల్పించాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి ప్రభాకర్ అన్నారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పురుష దివ్యాంగుల సౌకర్యం కోసం కేంద్రాల వద్ద సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భద్రూనాయక్, మహేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రశాంతంగా గురుకుల ప్రవేశ పరీక్ష

మహబూబాబాద్ రూరల్ : ప్రభుత్వ గురుకుల ప్రవేశ పరీక్ష జిల్లాలోని 15 సెంటర్లలో ఆదివారం ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా పరీక్షల కో ఆర్డినేటర్ జాక్వెలిన్ పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 5,263మంది విద్యార్థులకు 2,693మంది హాజరైనట్లుతెలిపారు. హాజరైన వారిలో బాలురు 1,336 మంది, బాలికలు 1,357మంది ఉన్నారని, అన్ని కేంద్రాల వద్ద విద్యార్థులకు సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు.

### తొర్రూరులో..

తొర్రూరు : పట్టణంలోని గిరిజన సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆదివారం జరిగిన ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ విజయ రత్నమాల మాట్లాడుతూ.. 6 నుంచి 9వ తరగతి వరకు మొత్తం 616 మంది విద్యార్థులను అలర్ట్ చేయగా, 607మంది పరీక్షకు హాజరైనట్లు తెలిపారు. ఫలితాలను వీలైనంత త్వరగా ప్రకటించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అదే విధంగా పట్టణంలోని మహాత్మా జ్యోతిరావు పూలే పాఠశాలలో 5నుంచి 9వ తరగతి వరకు, ఎంజేపీ ట్రైబల్ వెల్ఫేర్ అండ్ జనరల్ హాస్టల్‌లో ఐదో తరగతిలో ప్రవేశ పరీక్షలు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. 219 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు తెలిపారు.

### మరిపెడలో..

మరిపెడ, ఫిబ్రవరి 23 : గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలకు నిర్వహించిన పరీక్షలు ఆదివారం ప్రశాంతంగా జరిగాయి. ఎస్సీ, ఎస్టీ, బీ'w, జనరల్ గురుకులాల్లో ఐదో తరగతితో పాటు 6,7,8,9 తరగతుల్లో బ్యాక్‌లాగ్ సీట్లు భర్తీ కోసం పురపాలక సంఘం పరిధిలోని సాంఘిక సంక్షేమ పాఠశాలలో పరీక్షలు నిర్వహించారు. 481 విద్యార్థులకు గాను 471 మంది, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో439 మంది విద్యార్థులకు 418మంది హాజరైనట్లు ప్రిన్సిపాల్స్ దయాకర్, సోమోజీ తెలిపారు.

## కేసముద్రం మార్కెట్‌ను సందర్శించనున్న ఎమ్మెల్సీ కవిత

కేసముద్రం, ఫిబ్రవరి 23 : కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌ను సోమవారం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సందర్శించనున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహ్మద్ నజీర్‌అహ్మద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్కెట్‌లో మిర్చి రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుంటారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ హాజరవుతారని తెలిపారు. మధ్యాహ్న 12 గంటల వరకు బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, రైతులు కార్యాలయానికి రావాలని పిలుపునిచ్చారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

దంతాలపల్లి, ఫిబ్రవరి 23 : అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్సై రాజు తెలిపారు. ఆదివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని పెద్దముప్పారం గ్రామానికి చెందిన సైదులు అనుమతి లేకుండా ఇసుక తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. సైదులుపై కేసు నమోదు చేశామన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

దంతాలపల్లి : మండల కేంద్రంలో బాధిత కుటుంబాన్ని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్‌నాయక్ పరామర్శించారు. దంతాలపల్లికి చెందిన ఎల్లు విశ్వనాథరెడ్డి, దాసరి గౌరమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, ఆదివారం వారి కుటుంబాలను హుస్సేన్‌నాయక్ పరామర్శించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆయనవెంట సురేందర్, చీకటి మహేశ్, వెంకటేశ్వర్లు, మదన్, పూర్ణచందర్, మురళి, భరత్, అనిల్‌రెడ్డి, మహిళానాయకురాలు రాణిరెడ్డి పాల్గొన్నారు.

## కవిత పర్యటనను జయప్రదం చేయండి

కురవి, ఫిబ్రవరి 23 : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సోమవారం ఉదయం 10:30 గంటలకు కురవి దేవస్థానంలో వీరభద్రస్వామిని దర్శించుకుంటారని బీఆర్ఎస్ అధ్యక్షుడు తోట లాలయ్య కోరారు. నాయకులు, కార్యకర్తలు సకాలంలో హాజరై స్వాగతం పలకాలన్నారు.

## చోరీ కేసును ఛేదించిన పోలీసులు

### పుస్తెల తాడు, సైకిల్ స్వాధీనం

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 23 : చోరీ కేసును ఆదివారం టౌన్ పోలీసులు ఛేదించారు. టౌన్ సీఐ దేవేందర్ కథనం ప్రకారం.. పట్టణంలో మార్వాడీ బజార్‌లో శనివారం తెల్లవారు జామున కొండ్లే సాయిప్రసన్న మెస్ డోర్‌వేసి పడుకున్నది. ఈ క్రమంలో మెడలో ఉన్న పుస్తెల తాడును గుర్తు తెలియని వ్యక్తి అపహరించాడు. వెంటనే టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. వెంటనే ఈ కేసు పూర్తి దర్యాప్తు చేశామని, మార్వాడీ బజారులో గతంలో దొంగతనాలకు పాల్పడిన ఈదులపూసపల్లి (దర్గాతండాకు)కు చెందిన కోట్ల ముత్యాలరావు, పాత నేరస్తుడు సీసీ ఫుటేజీల్లో కనిపించాడు. వెంటనే అతడి స్టేషన్‌కు తీసుకొచ్చి విచారణ చేయగా, నేరాన్ని ఒప్పుకున్నాడు. అతడి వద్ద ఉన్న రూ.2,12,000విలువి గల పుస్తెల తాడు, అతడి సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. ఈ కేసును చాకచక్యంగా ఛేదించిన సీసీఎస్ ఎస్సైలు తాహెర్‌బాబా, గోపీని ఎస్పీ అభినందించినట్లు తెలిపారు.

## షటిల్ బ్యాడ్మింటన్‌కు సాయి రమన్

నర్సింహులపేట, ఫిబ్రవరి 23 : మండల కేంద్రానికి చెందిన ఎరనాగి సాయిరమన్ అంతర్జాతీయ షటిల్ బ్యాడ్మింటన్‌కు ఎంపికైనట్లు హైదరాబాద్ గోపీచంద్ అకాడమీ ఆదివారం ప్రకటించింది. శ్రీలంకలో సోమవారం నుంచి జరిగే అంతర్జాతీయ షటిల్ మిక్స్‌డ్ డబుల్‌కు ఎంపిక కావడంతో మండల క్రీడాకారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి ఎదిగిన సాయి రమన్ మండలానికి మంచి పేరు తీసుకురావాలని కోరుతున్నారు.



శ్రీలంకలో జరిగే షటిల్ బ్యాడ్మింటన్‌కు వెళ్తున్న సాయి రమన్